క్లుప్తంగా

నిందితుడిని శిక్షించాలి

ఏర్పేడు: బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్యపై రాయితో దాడిచేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్‌ చేశారు. గురువారం రాత్రి ఏర్పేడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి మద్దతుగా ఆర్.కృష్ణయ్య ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా గుర్తు తెలియని దుండగుడు ఆయనపై రాయితో దాడిచేసిన ఘటనలో ఆయన వీపుపై గాయమైంది. పోలీసులు నిందితుడిని గుర్తించి కఠినంగా శిక్షించాలని తెలిపారు.

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయండి



బీఎన్‌కండ్రిగలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షిస్తున్న పఠాన్ అహ్మద్ ఆలీఖాన్

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో ఈ నెల 13 వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలని మండల ఎన్నికల అధికారి, తహసీల్దార్ పఠాన్ అహ్మద్ ఆలీఖాన్ తెలిపారు. శుక్రవారం ఆయన ఎన్నికల ఏర్పాట్లపై జోనల్ అధికారులు, బీఎస్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్‌లో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పోలింగ్ బూత్‌లలో ఎన్నికల సిబ్బందికి ఇబ్బంది లేకుండా ఉండే గదులను శుభ్రంగా ఉంచాలని తెలిపారు. గదులకు విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద షామియానా వేసి పండుగ వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు స్లిప్‌లను ఓటరులందరికీ అందజేయాలని, ఓటును అందరు వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారి రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

కృష్ణయ్యపై దాడి దుర్మార్గం

రేణిగుంట: రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యపై రాయితో దాడి దుర్మార్గమని, బీసీలపై జరిగిన దాడిగా తాము భావిస్తున్నట్లు బీసీ నాయకుడు, రేణిగుంట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గంగారి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్. కృష్ణయ్యపై ఏర్పేడులో గురువారం జరిగిన దాడిని ఆయన ఖండించారు. ఇలాంటి దాడులు చేయించిన చంద్రబాబునాయుడుకు వచ్చే ఎన్నికల్లో బీసీలంతా తగిన బుద్ధి చెబుతారన్నారు. పోలీసులు ఈ ఘటనపై విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని, ఈ కుట్ర వెనుక దాగిఉన్న ప్రధాన సూత్రధారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్‌ చేశారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయండి



బీఎల్‌ఓలకు అవగాహన కల్పిస్తున్న ఆర్వో నరసింహులు

సత్యవేడు: సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేలా ఎన్నికల సిబ్బంది కృషి చేయాలని సత్యవేడు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి నరసింహులు కోరారు. శుక్రవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలు, ఆశా వర్కర్లు, సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ బీఎల్వోలు పోలింగ్ రోజున ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ ముందురోజున వసతులు (నీటి వసతి, విద్యుత్, టేబుళ్లు) ఏర్పాటు పక్కాగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఆశా వర్కర్లు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యసేవలందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్లలోపు ఓటర్లు మినహా ఇతరులెవరూ ఉండకూడండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామాంజనేయులు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ కే.రవి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నాగలాపురం: మండల కేంద్రంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏడీ చంద్ర నాయక్, ఏఈ జైసాయి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు

ఏర్పేడు: మండలంలోని పాయిల్‌సెంటర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి కారకుడైన ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీరామ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. మండలంలోని పాయిల్‌సెంటర్‌కు చెందిన రఘు గతనెల 30న ద్విచక్ర వాహనంపై రాజులకండ్రిగకు వెళుతుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు వివరించారు. ఈ ప్రమాదంలో రఘు గాయపడి తిరుపతి రుయాలో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ గోవిందరాజుపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

దుష్టగ్రహం బొజ్జల సుధీర్



- శ్రీకాళహస్తిని అడ్డంగా దోచేసిన షాడో ఎమ్మెల్యే
- 30 ఏళ్ల పాటు అవినీతి, అక్రమాలతోనే సహవాసం
- దోచుకోవడం..దాచుకోవడమే పని
- వెంటాడుతున్న స్కిట్ పాపం
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ అరాచకాలు కోకొల్లలు


శ్రీకాళహస్తి: రాహుకేతువులు సూర్య చంద్రులను మింగిన దుష్టగ్రహాలు అయితే రాహుకేతు క్షేత్రమైన శ్రీకాళహస్తిలో వాటిని మింగే దుష్టగ్రహం బొజ్జల సుధీర్‌రెడ్డి అని స్థానికులు విమర్శలు ఎక్కుపెడుతున్నారు. గతంలో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని శ్రీకాళహస్తిని నిలువుదోపిడీ చేసిన నీచుడని తిట్ల దండకం అందుకుంటున్నారు. ఇక్కడ దోచుకోవడం.. హైదరాబాద్‌లో దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడుతున్నారు. కరోనా విపత్తు కాలంలో తన నియోజకవర్గ ప్రజలను ఆదుకోవాల్సింది పోయి హైదరాబాద్‌లో దాక్కున్న దుష్టగ్రహమని ఎత్తిపొడుస్తున్నారు. ఇప్పుడు ఎన్నికలొచ్చేసరికి మళ్లీ శ్రీకాళహస్తి గుర్తొచ్చిందని విరుచుకుపడుతున్నారు. సుధీర్ తీరున చ్చక పార్టీలో సీనియర్ నాయకులు సైతం బయట పడుతున్నారు. ఒకసారి బొజ్జల అరాచకాలు పరిశీలిస్తే..



బొజ్జల సుధీర్ రెడ్డి

భూ బకాసురుడు

30 ఏళ్లుగా శ్రీకాళహస్తి, రేణిగుంట, ఏర్పేడు మండలాల్లో ఎక్కడ ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా చేయడం బొజ్జల కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య. చెంబేడు, ఇతర ప్రాంతాల్లో విలువైన భూములను కబ్జా చేసి బినామీ పేర్లతో పరిశ్రమలకు అమ్ముకున్నారు. కజారియా, గ్రీన్‌ప్యానల్, రాక్స్‌మ్యాన్, ల్యాంకో పరిసర ప్రాంతాల్లోని ఫ్యాక్టరీల్లో తన అనుచరులైన ధనుంజయులు నాయుడు, చిరంజీవినాయుడు, పాపిరెడ్డి, తాటిపర్తి ఈశ్వర్‌రెడ్డి బినామీ పేర్లతో విలువైన భూములు



ఇసుక దొంగ

ఏర్పేడు మండలంలోని మునగలపాళెం, గోవిందవరం, మునిలిపేడు, రామలింగాపురం, తొట్టంబేడు మండలంలోని కనపర్తి, పూడి గ్రామాల్లో ఉచిత ఇసుక పేరుతో బెంగళూరు, చెన్నై, శ్రీసిటీకి తరలించి బొజ్జల కుటుంబం డబ్బులు దండుకున్న విషయం అందరికీ తెల్సిందే. తన అక్రమ దందాకు అడ్డుపడుతున్నారని 17 మంది రైతులను ఏర్పేడు పోలీస్‌స్టేషన్ ఎదుట లారీతో తొక్కించి చంపించిన ఘనుడు కూడా సుధీర్‌రెడ్డే. రూ.100 కోట్లపైనే ఇసుక అమ్ముకుని మింగేశాడు. ఇందులో ప్రధానంగా చిరంజీవులు నాయుడు, ధనుంజయుల నాయుడు ఇసుక మాఫియాగా ఏర్పడి పరోక్షంగా రైతుల చావుకు కారణమయ్యారని అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది.



ఇసుక తవ్వకాలతో కూలిన సమాధులు.. నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు (ఫైల్)

రాహుకేతును మించిన పెద్ద గ్రహం సుధీర్



శ్రీకాళహస్తి ఆలయంలో సీసీ కెమెరాలు లేని కాలంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆలయ చైర్మన్ కావడంతో ఆయనను అడ్డం పెట్టుకుని తన కుమారుడు సుధీర్‌రెడ్డి దోపిడీ చేశారు. తన తల్లి బృందమ్మతో కలిసి అడ్డదిడ్డంగా దోచుకుని హైదరాబాద్‌లో దాచుకున్నట్టు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఇలా 30 ఏళ్లుగా ఆలయంలో రూ.వెయ్యి కోట్లపైనే దోపిడీ చేశారనే ప్రచారం జరుగుతోంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి విరాళంగా వచ్చిన భూముల పట్టాదస్త్రాలు మాయం చేయడంతో ప్రస్తుత అధికారులు కోర్టుల్లో ముప్పుతిప్పలు ఎదుర్కొంటున్నారు. పథకం ప్రకారం స్కిట్ కళాశాలను మూయించి అక్కడున్న రూ.350 కోట్ల విలువైన భూములను దోచుకోవడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. అలాగే గాజులమండ్యం షుగర్ ఫ్యాక్టరీ మూతకు కారణం షాడో ఎమ్మెల్యేగా ఉన్న బొజ్జల సుధీరే. తాను మయూర షుగర్స్ యాజమాన్యంతో లాలూచీ పడి రైతుల కడుపుకొట్టాడు.

కట్టబెట్టారు. ఎయిర్‌పోర్టు విస్తరణ, ఐఐటీ, ఐజర్ తదితర ప్రాంతాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు పొన్నారావుకు పంచిపెట్టారు. ఈ భూముల విలువ అప్పట్లోనే రూ.200 కోట్లు ఉంటుందని అంచనా.

మైనింగ్ చోరుడు

శ్రీకాళహస్తిలో 30 ఏళ్లుగా అక్రమ క్వారీలకు అనుమతులు ఇచ్చారు. ఇందులో వైఎస్సార్ హయాంలో అక్రమ క్వారీలపై ఉక్కుపాదం మోపి, తొట్టంబేడు మండలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న సుమారు 10 క్వారీలను సీజ్ చేశారు. మళ్లీ టీడీపీ అధికారంలోకి రాగానే ఆయా క్వారీలకు యథేచ్ఛగా అనుమతులిచ్చేశారు. ఇందులో టీడీపీ మద్దతుదారులు గుడ్లూరు మల్లికార్జున నాయుడు, సత్యం, స్వామి క్రషర్, రమేష్, దయ క్రషర్ ఉన్నాయి. తొట్టంబేడు, శివనాథపాళెం, రౌతుసూరమాల, కారాకొల్లు, కల్లిపూడి తదితర ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రింబవళ్లు జిలిటెన్‌స్టిక్స్‌తో పేలుళ్లు జరుపుతూ వందల అడుగుల లోతు తవ్వేస్తున్నారు. ఇలా నెలకు రూ.200 కోట్లపైనే అక్రమార్జన బొజ్జల జేబులోకి వెళ్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు.

బొజ్జలకు ట్యాక్స్ తప్పనిసరి

ఏ పని జరగాలన్నా బొజ్జల సర్వీస్ ట్యాక్స్ కట్టాల్సిందే. రోడ్లు, కాంట్రాక్టు పనుల్లో 20 శాతం, పరిశ్రమల అనుమతికి వాటాలు ఇవ్వాల్సిందే. ఇలా 30 ఏళ్లలో రూ.500 కోట్లకు పైగా వసూలు చేసినట్లు ఆ పార్టీ నేతలే చెబుతారు.

లిక్కర్ సిండికేట్ డాన్

గతంలో లిక్కర్ షాపులను సిండికేట్ చేసి ప్రతి నెలా రూ.20 లక్షల వరకు వసూలు చేసేవాడని స్థానికులు చెబుతున్నారు. దీనికి ప్రతిఫలంగా షాపుల యజమానులకు ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.10 నుంచి రూ.20 అదనంగా విక్రయించుకోవచ్చని భరోసా కల్పించడం గమనార్హం.

వ్యసనపరుడు

బొజ్జల సుధీర్‌రెడ్డి పుట్టినప్పటి నుంచి బయట పెరగడంతో అన్ని వ్యసనాలు అబ్బాయి. పబ్‌కల్చర్, పేకాటరాయుడు, చైన్ స్మోకర్. అతని పాస్‌పోర్టును పరిశీలిస్తే ఇతను ఎంత వ్యసనపరుడో అర్థమవుతుంది. దీనికితోడు స్వతహాగా బొజ్జల సుధీర్ అహంకారి. తన సొంత పార్టీలో సీనియర్లకు లెక్కచేయడనే అపవాదు ఉంది. ఎస్సీ, ఎస్టీలు, బీసీలన్నా ఆయనకు నచ్చదు. పదేళ్లపాటు పార్టీ కోసం పని చేసిన చక్రాల ఉషాను స్త్రీ అని కూడా చూడకుండా చులకనగా మాట్లాడడంతో ఆమె కన్నీళ్లు పెట్టుకుంటూ ఇతర పార్టీల వైపు చూడాల్సి వచ్చింది. దీనికితోడు నాన్‌లోకల్. శ్రీకాళహస్తిలో ఎక్కువ సమయం ఉండడం అతనికి ఇష్టం ఉండదు. ఎన్నికల కోసం మాత్రమే సుధీర్ శ్రీకాళహస్తికి వచ్చి వెళ్తుంటాడు.

ఎర్రచందనం స్మగ్లర్

బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అటవీశాఖ మంత్రిగా ఉన్నప్పుడు శేషాచలంలోని ఎర్రచందనం దుంగలను తన అనుయాయులతో అడ్డదిడ్డంగా విదేశాలకు తరలించేవారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమ వ్యాపారంలో సుమారు రూ.300 కోట్లపైనే ఆర్జించినట్టు పట్టణంలో పెద్ద చర్చ నడిచింది. అప్పటి టీడీపీ అధిష్ఠానం అనారోగ్య సమస్యలను సాకుగా చూపి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించడం దీనికి బలాన్ని చేకూర్చుతోంది. ఎర్రచందనం స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న వాహనాలను తన అనుచరులకు ధారాదత్తం చేయడం అప్పట్లో విమర్శలకు తావిచ్చింది. ఈ వాహనాల విలువ రూ.100 కోట్లపైనే ఉంటాయని స్థానికులు చెబుతున్నారు.

నైజాం రౌడీయిజం..సుధీర్‌కే సొంతం

గతంలో పొయ్య గ్రామం దగ్గర బాంబులు వేసి బెదిరించిన సంస్కృతి బొజ్జల సుధీర్‌ది. మునిరామయ్య బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఎన్నికల బరిలో నిలబడినప్పుడు ఎలక్షన్‌లో ఆయన పక్షాన ప్రచారం చేసినందుకు మోహన్ బాబుపై కత్తులతో దాడి చేయించారు. నాలుగు నెలల ముందు ప్రచార రథానికి అడ్డుపడ్డారని అమ్మపాళెం గ్రామానికి చెందిన ఓ యువకున్ని రాత్రికి రాత్రే కిడ్నాప్ చేశారు. ఇటీవల తన స్వగ్రామంలో తనకు సపోర్ట్ చేయడం లేదని ఓ రైతు ట్రాక్టర్ తగలబెట్టాడు బొజ్జల సుధీర్ రెడ్డి.

ఆర్యవైశ్యులకు రుణపడి ఉంటా!



హాజరైన ఆర్యవైశ్యులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: ఆర్యవైశ్యులకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బజారువీధిలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఆర్యవైశ్యులు వ్యాపారస్తులని వారి వ్యాపారానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకుంటానని తెలిపారు. గత 30 ఏళ్లలో వ్యాపారులను నాయకులు ఎలా ఇబ్బందిపెట్టారో అందరికీ తెలుసన్నారు. ఆర్యవైశ్యులకు అన్నదాన సత్రాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఎపుడూ లేని విధంగా ఆర్యవైశ్యులకు పాలకమండలి బోర్డు మెంబర్‌గా, ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానం కల్పించినట్లు చెప్పారు. మరొకసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని ఆయన కోరారు. జూలుగంటి మురళి, పాలకమండలి సభ్యులు రాముగుప్తా, ప్రత్యేక ఆహ్వానితులు జూలుగంటి సుబ్బారావు, పీజే చంద్రయ్య, ఓరుగంటి నాగేశ్వరరావు, ఆనంద్‌గుప్తా, నరసింహులు, రాజా, జనార్దన్, జగదీష్, రమేష్, గోపి, సురేష్, రమేష్, బాలాజి, శశికుమార్, హేమంత్‌కుమార్, బాబి, బిందు పాల్గొన్నారు.

మీ సేవకుడిగా వచ్చా..ఆశీర్వదించండి



బుచ్చినాయుడుకండ్రిగ రోడ్‌షోలో అభివాదం చేస్తున్న నూకతోటి రాజేష్

-నూకతోటి రాజేష్

బుచ్చినాయుడుకండ్రిగ: మీ సేవకుడిగా వచ్చా.. నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సత్యవేడు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అభ్యర్థి నూకతోటి రాజేష్ ఓటర్లను అభ్యర్థించారు. ఆయన శుక్రవారం బుచ్చినాయుడుకండ్రిగలో రోడ్‌షో నిర్వహించారు. ఆయనకు అడుగడుగునా బాణసంచా కాల్చుతూ, పూలవర్షం కురిపిస్తూ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చారని, 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించి, ఘన విజయాన్ని అందించి, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. సంక్షేమ పాలన మళ్లీ కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ప్రజలందరూ ఆశీర్వదించాలని తెలిపారు. మీకు సేవ చేసేందుకే వచ్చానని, ఎమ్మెల్యేగా తనను, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీకి మేనిఫెస్టోను అమలు చేసిన చేసిన చరిత్ర ఎప్పుడు లేదని, అధికారం కోసం చెప్పడం తర్వాత మోసం చేయడం టీడీపీ నేత చంద్రబాబు నైజమని విమర్శించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలోనే ఉంటానని తెలిపారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి, నేతలు అరణి సుధాకర్‌రెడ్డి, మునిరెడ్డి, సత్యవేడు నియోజక వర్గ జేసీఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్, సింగిల్ విండో చైర్మన్ హరనాథరెడ్డి, ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు జొన్నల గోపాల్ రెడ్డి, రవిరెడ్డి, మణినాయుడు, గురునాథం, సురుటుపల్లి దేవస్థానం సభ్యుడు అజయ్‌కుమార్‌రెడ్డి, నేతలు రాజీవ్‌నాయుడు, జయచంద్రనాయుడు, వేంకటేశ్వర్లు, మునిరాజా, నాగూర్, కోటేశ్వరరావు, అశోక్‌నాయుడు, గురవయ్య, నిరంజన్‌రెడ్డి, ప్రసాద్ పాల్ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



బుచ్చినాయుడుకండ్రిగ: పెద్దపాలేడులో ప్రచారం చేస్తున్న ఎంపీ సోదరి శ్యామల





బుచ్చినాయుడుకండ్రిగ: వీఎస్‌పురంలో ప్రచారం చేస్తున్న మణినాయుడు, కొత్తపాలెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్ సీపీ తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి, సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్‌ను గెలిపించాలని శుక్రవారం పెద్దపాలేడులో ఎంపీ మద్దిల గురుమూర్తి సోదరి శ్యామల ప్రచారం చేశారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించి, భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిలగురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కరెడ్డి, కత్తి సురేష్, ప్రసాద్, వెంకటకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొత్తపాళెంలో నాయకులు హరిప్రసాద్, సంజీవయ్య, వీఎస్ పురంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మణినాయుడు, సర్పంచ్ సిద్ధమ్మ ప్రచారం చేశారు.

వైఎస్సార్‌సీపీ విజయంతోనే రాష్ట్ర ప్రగతి



ఎర్రగుడిపాడులో నవ్యకిరణ్ ప్రచారం

- గురుమూర్తి సతీమణి నవ్యకిరణ్

శ్రీకాళహస్తి (తొట్టంబేడు): రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని ఎంపీ మద్దిల గురుమూర్తి సతీమణి నవ్యకిరణ్ అన్నారు. శుక్రవారం ఆమె ఎర్రగుడిపాడు పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎంపీ గురుమూర్తి ఢిల్లీ స్థాయిలో తనవంతు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆదరించండి





కుర్రకాల్వలో నేతల ప్రచారం, చిందేపల్లిలో నేతల ప్రచారం

రేణిగుంట: ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించా లని ఆపార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. జీపాళెం పంచాయతీ కుర్రకాల్వ, పద్మనగర్‌లలో ఇంటింటికీ వెళ్లి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా బియ్యపు మధు సూదన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో పద్మనగర్‌లో 20మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎంపీటీసీ సభ్యుడు భాస్కరయ్య, వార్డు సభ్యులు గౌరమ్మ, నాగమ్మ, నేతలు వేణుముదిరాజ్ సుబ్రమణ్యం, వినోద్, సెల్వ, సుబ్బమ్మ, రమణమ్మ, అంకయ్య ముదిరాజ్, మణికంఠ, రమణ, సాయి పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: చిందేపల్లిలో సర్పంచ్ పెంచలయ్య, చెంచురెడ్డి, ఇసుకతాగేలిలో సర్పంచ్ గురవమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధికార ప్రతినిధి కందాటి ప్రభాకర్ రెడ్డి, అంజిమేడులో సర్పంచ్ తాతేకాల్వ మోహన్ రెడ్డి, లోకనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మేర్లపాకలో సర్పంచ్ గంగాధరం, ఎంపీటీసీ భరత్‌కుమార్, కందాడులో వీరరాఘవరెడ్డి, బండారుపల్లిలో వైస్ ఎంపీపీ తిరుపతి జనార్దన్‌రెడ్డి, పాపానాయుడుపేటలో సర్పంచ్ లలిత, తంబా సుబ్రమణ్యం, మన్నసముద్రంలో నాగార్జునరెడ్డి, ఎండీపుత్తూరులో సర్పంచ్ మోహనప్రియ ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, తిరుపతి ఎంపీగా డాక్టర్ మద్దిల గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.